ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

మద్యపానం వల్ల కలిగే నష్టాలను కళారూపం ద్వారా తెలియజేస్తున్న కళాకరులు

సమాజంలో మద్యం మత్తులో కొందరు మహిళలు, ఆడపిల్లల పట్ల చేస్తున్న హింస, ర్యాగింగ్, దాడులు తదితర అంశాలను తెలియజేసేలా ప్రజానాట్య మండలి కళాకారులు జాతాలో ప్రదర్శన చేశారు. ఇద్దరు మద్యానికి బానిసై తాము తాగుతున్న డబ్బులతోనే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్న భావనను తెలిపేలా దృశ్యాలను ప్రదర్శించారు. తాగిన తరువాత వ్యవహరించే తీరును, ఆడపిల్లలపై దాడి చేసే వైఖరిని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. రోడ్డుపై తాగుబోతులు సృష్టించే వీరంగం కళ్లకు కట్టినట్లు మహిళా కళాకారులు ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.

కెఎస్ఎన్ కళాశాలలో విద్యార్థినులతో సదస్సు

సమాజంలో మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ ఐద్వా చేపట్టిన మహిళా పోరుయాత్రలో భాగంగా అనంతపురం కెఎస్ఎన్ బాలికల డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలు మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, హింస తదితర అంశాలపై ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడారు. చుట్టూ ఉన్నవారి నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై కుటుంబ సభ్యులు తల్లిదండ్రులతో పంచుకోవాలన్నారు. ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

బిజెపికి జగన్ మద్దతు సిగ్గుచేటు

◆ రాష్ట్రంలో మహిళల రక్షణకు తీసుకున్న చర్యలు తెలపాలి ◆ ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మహిళా రక్షణకు అడుగడుగునా తూట్లు పోడుస్తూ దేశంలో మతతత్వ హింసను ప్రేరేపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్లమెంట్‌లో మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. సమాజంలో మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పోరుయాత్ర బస్సుజాత గురువారం నాడు అనంతపురం జిల్లాలోకి ప్రవేశించింది. జూలై 28వ తేదీన శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో ప్రారంభం అయిన యాత్ర అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల మీదుగా అనంతపురం జిల్లా తాడిపత్రిలోకి గురువారం ప్రవేశించింది. అనంతపురం జిల్లాలో తాడిపత్రి, బుక్కరాయ సముద్రం, అనంతపురం, కూడేరు, ఉరవకొండ, గుత్తి, గుంతకల్ ప్రాంతాల్లో జాతా కొనసాగింది. గుంతకల్లు నుంచి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. అనంతపురంలోకి ప్రవేశించిన పోరుయాత్ర జాతాకు మున్సిపల్ కార్మికులు,

అనంతపురం అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు

సిఐటియు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పోరుయాత్రకు నాయకత్వం వహించిన ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రిలకు ఎర్ర కండువాలు కప్పి, పుష్పగుచ్చాలు స్వాగతం పలికారు. అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ పాలనలో దేశం, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మణిపూర్ హింసాకాండ ప్రపంచాన్నే కలిచి వేసిందన్నారు. మహిళల్ని నగ్నంగా ఊరేగించి అత్యాచారం, హత్య చేసిన దుర్ఘటన మానవ సమాజానికే మాయని మచ్చఅన్నారు. మణిపూర్‌లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ రాష్ట్రంలో మారణహోమం జరుగుతున్నా ప్రేక్షకపాత్ర పోషించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి సనాతన ధర్మాన్ని అనుసరించాలని బలవంతంగా సమాజంపై రుద్దుతోందని తెలిపారు. అదే సనాతన ధర్మాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేవాలయాలు, విద్యాలయాలకు ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న హింసను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోనున్నారో చెప్పాలన్నారు. మహిళల్ని నగ్నంగా ఊరేగించి హత్యాకాండకు కారణమైన బిజెపికి జగన్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దుర్మార్గంగా ఉందన్నారు. సనాతన ధర్మాన్ని దేవాలయాలు, పాఠశాలలో బోధిస్తామని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. సనాతన ధర్మవరం అంటే పురుషుడికి స్త్రీ కార్యేసుదాసిగా సేవ చేయాలని బోధిస్తారా..? భర్త చెడ్డవాడైనా సతీసుమతిలా ఉండాలని బోధిస్తారా.? అన్న విషయాలకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సమాధానం చెప్పాలన్నారు. పాఠశాలలో విభిన్న మతాలకు సంబంధించిన విద్యార్థులకు విభిన్న మత ధర్మాలను సనాతన ధర్మాలుగా బోధిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మతాల్లో స్త్రీలను పురుషుడికి లోబడి ఉండాలనే చెప్పాయని తెలిపారు. వాటిని తిరస్కరించి మనుస్మృతిని కాదని, భారత రాజ్యాంగ చట్టాన్ని చేసుకున్నామని తెలిపారు. ఈ రాజ్యాంగ చట్టం గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలన్నారు. కులం, మతం, లైంగికత, తేడాలు ఉండరాదని బోధించాల్సిన ప్రభుత్వం సనాతన ధర్మాన్ని బోధించాలని చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నారు. సమాజంలో పురుషుడికి మహిళలు లోబడి ఉండాలన్న మనువాదాన్ని, కుల ధర్మమే సనాతన ధర్మమని ప్రచారానికి పూనుకోవడం రాజ్యాంగానికి, భారత చట్టాలకు వ్యతిరేకం అన్నారు. బిల్కిస్ భానుపై అత్యాచారం చేసిన నిందితులను విడుదల చేసిన బిజెపికి వైఎస్ఆర్‌సిపి మద్దతు ఇవ్వడం నేరస్తులకు మద్దతు ఇవ్వడమే అన్నారు. రాష్ట్రంలో కూడా ఆడబిడ్డలకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బిజెపికి మద్దతిస్తూ తప్పు చేస్తున్నారని తెలిపారు. దిశా బిల్లులో ఇచ్చిన వాగ్దానాల మేరకు 21 రోజుల్లో విచారణ చేస్తామన్న మేరకు ఒక అధ్యయన కమిషన్ వేసి నెల రోజుల్లోపు విధి విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో సిఫార్సులు స్వీకరించి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ పోరుయాత్రకు మహిళలు హాజరై జయప్రదం కోసం సహకరిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఆగస్ట్ 8న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ ప్రజానాట్య మండలి క్రిష్ణవేణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీనరసమ్మ, మంజుల, జ్యోతి, మరియమ్మ, కృపమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలం సింగనగుట్టపల్లి వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు



రాయలసీమను రతనాలసీమగా మారుస్తా..!

◆ 'అనంత'లో ప్రతి ఎకరానికీ సాగునీరు

◆ అప్పుడే పూర్తి కాకుంటే జాకీ లాగే కియా పోయేది

◆ ఉమ్మడి అనంత పర్యటనలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు

పేరూరు జలాశయం పనులు పూర్తిచేస్తాం

ఆత్మకూరు : టిడిపి అధికారంలోకి రాగానే పేరూరు జలాశయం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, నీరు అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ఆత్మకూరు మండల సమీపంలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యామ్ వరకు ఆగిపోయిన కాలువ నిర్మాణపు పనులను టిడిపి నాయకులతో కలిసి గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పేరూరు జలాశయాన్ని పక్కన పెట్టిన జగన్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసగించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే, పేరూరు జలాశయం పనులు పూర్తి చేస్తానని చెప్పారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రస్తుతం ఉన్న భూధరలతో పరిహారం అందిస్తామని చెప్పారు. వైసిపి అధినేత సైకో అండతో స్థానిక ఎమ్మెల్యే రూ.2వేల కోట్లను అక్రమంగా కొట్టేశారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైసిపి రైతులను అన్ని విధాలా నట్టేట ముంచిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత పరిటాల శ్రీరామ్, ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ధర్మవరపు బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, పిల్లల వేణుగోపాల్, పిల్లల ప్రతాప్, కందల ఓబుళపతి, అప్పలన్న, కార్తీక్, బోదపాటి హరిబాబు, బోదపాటి హరికుమార్‌తో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కియా వద్ద ముఖ్యమంత్రి జగన్‌కు సెల్ఫీఛాలెంజ్ విసురుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి అధికారంలోకి వచ్చాక గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం ద్వారా రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు తెలియజేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వచ్చిన ఆయన గురువారం నాడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించారు. అనంతపురం నగరంలో ఎంవైఆర్ ఫంక్షన్ హాలులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలోని సాగునీటి వనరులు, పంపిణీ ఏ రకంగా చేపట్టడం ద్వారా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నీరు అందివ్వ వచ్చున్న అంశాలను వివరించారు. ఇందులో గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం గురించి తెలియజేశారు. ఈ నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ జిల్లాలకు నేరుగా 280 టిఎంసిల నీరు అందివ్వవచ్చునని వివరించారు. తద్వారా రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాకు ప్రతి ఎకరానికీ నీటిని అందిస్తామని హామీనిచ్చారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ తరువాత సాగునీటి ప్రాజెక్టుల సందర్శన యాత్రను ప్రారంభించారు. ఆత్మకూరు మండలంలోని సింగనగుట్టపల్లి వద్ద జరుగుతున్న హంద్రీనీవా పనులను పరిశీలించారు. అనంతపురం పెనుకొండ వద్దనున్న కియా కార్ల పరిశ్రమ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ దిగారు. రాత్రికి కదిరి పట్టణానికి చేరుకున్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగిన ఈ యాత్ర సందర్భంగా పలుచోట్ల మాట్లాడారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. 198 ప్రాజెక్టు పనులను రాష్ట్ర వ్యాప్తంగా ఆపారని తెలిపారు. ఇందులో రాయలసీమకు సంబంధించి 102 ప్రాజెక్టులుండగా అనంతపురం జిల్లాకు సంబంధించి 38 ప్రాజెక్టులు రద్దు చేసినవి ఉన్నాయన్నారు. ఇవి రద్దు చేయడమే కాకుండా మరో ఐదేళ్లు చేపట్టడానికి వీల్లేకుండా జీవోను ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అజ్ఞానం, మూర్ఖత్వం కారణంగా రాయలసీమ ప్రాజెక్టుల విధ్వంసం జరిగిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఉంటున్న వైసిపి ఎమ్మెల్యేలు తమ సామ్రాజ్యాలుగా దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వీటన్నింటికీ తాము అధికారంలోకి వచ్చాక లెక్కలు చెబుతామని హెచ్చరించారు. టిడిపి హయంలోనే కియా పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభం అవకుండా ఉంటే దీన్ని వెళ్లిపోయే విధంగా చేసే వారని ఆరోపించారు. అలా ప్రారంభం కాని జాకీ పరిశ్రమ ఏమైందని ప్రశ్నించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు పేరుతో పెద్దఎత్తున హడావుడి చేసి ఆ పనులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కట్టబెట్టి రూ.600 కోట్లు అప్పనంగా దోచిపెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది వేల క్యూసెక్కులకు పెంచుతామన్న హంద్రీనీవా కాలువ పనులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేవలం జీవోలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. అనంతపురం జిల్లాలోనే బిటిపి, పేరూరు, సామూహిక బిందు సేద్యం పనులన్నీ ఆగిపోయాయని చెప్పారు. భవిష్యత్తులో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తాము అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీటి వసతి కల్పిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారథి, కందికుంట వెంకటప్రసాద్, ప్రభాకర్‌చౌదరి, జెసి.ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపి జెసి.దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి అమానుషం

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

విలేకరులతో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రాప్తాడు మండలం అయ్యవార్లపల్లి గ్రామంలో పీర్ల పండగ సందర్భంగా దళితులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. గురువారం కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీర్ల పండగ సందర్భంగా దళితులు పానకాలు తీసుకుని వెళ్తున్న సమయంలో అగ్రవర్ణాలకు చెందిన యువకుడు ఎర్రిస్వామి అతివేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చాడు. దీంతో నిదానంగా వెళ్లాలని దళిత యువకుడు కుమార్‌తోపాటు అనేకమంది మహిళలు వారించారు. దీంతో యువకుడు కులం పేరుతో దూషిస్తూ ఆడా, మగా తేడా లేకుండా తిట్టడంతో సర్ది చెప్పే సందర్భంలో పక్కకు తోశారు. నామీద చేయి చేసుకుంటారా.. అంటూ కుమార్‌పై మచ్చ కత్తి తీసుకుని దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దళిత యువకుడిపై దాడి చేసిన ఎర్రిస్వామిని వెంటనే అరెస్టు చేయడంతోపాటు అతని ఆస్తిని జప్తు చేసి బాధితుడు కుమార్ కుటుంబానికి అప్పజెప్పాలని నల్లప్ప డిమాండ్ చేశారు.

శనగలగూడూరు దళితులకు రక్షణ కల్పించాలి..

పుట్లూరు మండలం శనగలగూడూరు గ్రామ దళితులకు రక్షణ కల్పించాలని ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక రోజులుగా ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని అనేక పర్యాయాలు అధికారులుకు, రాజకీయ నాయకులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ క్రమంలో సచివాలయం దగ్గర ఓ దళిత యువకుడు కూర్చొన్నాడనే నెపంతో అగ్రవర్ణాల వారు మూకుమ్మడిగా దాడి చేశారన్నారు. ఇందులో రాజకీయ ప్రమేయం ఉందన్నారు. గ్రామంలో శాంతి నెలకొల్పేందుకు అధికారులు రాజీ చేయడానికి ప్రయత్నం చేసినప్పటికీ అగ్రవర్ణాల వారు పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భౌతికంగా సామాజిక ఉద్యమ నాయకులపై దాడి చేయడానికి కూడా వెనకాడని పరిస్థితి నెలకొందన్నారు. ఈనేపథ్యంలో శనగల గూడూరులో తాగునీటి సమస్య పరిష్కరించడంతోపాటు దళితులకు రక్షణ కల్పించాలని నల్లప్ప డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, నగర అధ్యక్షుడు అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

జీవో-7 ప్రకారం వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-తాడిపత్రి

కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

జీవో.7 ప్రకారం అందరికీ కేటగిరి ప్రకారం మున్సిపల్ కార్మికులు వేతనాలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 7న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కలెక్టర్ ముట్టడికి అనుమతివ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులతో కలిసి గురువారం స్థానిక కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏళ్లకు పైబడి తొలగించిన, చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని, ఇఎస్ఐ కార్డులు అందరికీ మంజూరు చేయాలని, క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి కార్మికులకు రావాల్సిన, కల్పించాల్సిన సౌకార్యలు, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి ఉమాగౌడ్, మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు, వన్నూరప్ప, నరసింహులు, సాయి, కృష్ణ, బాల పెద్దయ్య, నారాయన, ఏసోబు, నల్లప్ప, శంకర్, ఓబయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉరవకొండ

ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా కార్యాలయానికి ముళ్ల కంప వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజులుగా పట్టణంలో తాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలిక పరిష్కారంతోనే కాలం గడుపుతున్నారని ఆరోపించారు. వెంటనే తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, నాయకులు రామాంజనేయులు నాయక్, శ్రీనివాసులు, సిద్ధప్ప, రవికుమార్, మురళి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

సమయానికి అందని మధ్యాహ్న భోజనం

ప్రజాశక్తి-శెట్టూరు

మండల పరిధిలోని లక్ష్మంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా మధ్యాహ్న భోజనం సమయానికి అందలేక విద్యార్థులు ఆకలితో అలమటించారు. ఇందులో భాగంగానే గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుడు సిరాజుద్దీన్ మధ్య తలెత్తున వివాదం కారణంగా 250 మంది విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఏడాదిగా మధ్యాహ్న భోజన హెల్పర్‌ను నియమించాలని ప్రధానోపాధ్యాయుడికి విన్నవించినా ప్రధానోపాధ్యాయుడు పట్టించుకోలేదని మధ్యాహ్న భోజన నిర్మాహకులు తెలిపారు. అయినా పట్టించుకోకపోవడంతో ప్రధానోపాధ్యాయునికి సమాచారం అందించి మధ్యాహ్నం భోజనం వండలేదన్నారు. దీంతోపాటు 11 గంటలకు అందించాల్సిన రాగిజావా కూడా అందివ్వలేదు. మధ్యాహ్న భోజనం లేక ఆరో తరగతి చదువుతున్న మంజునాథన కళ్లు తిరిగి కింద పడిపోవడం కనిపించింది. విషయం తెలుసుకున్న స్కూల్ కమిటీ చైర్మన్ హిమామ్‌వలి, ఎంఇఒ శ్రీధర్ పాఠశాలకు చేరుకుని మధ్యాహ్నం మూడు గంటలకు విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి వడ్డించారు. ఏదిఏమైనా పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రధానోపాధ్యాయుడు.. ఏజెన్సీనిర్వాహకుడి మధ్య విభేదాలే కారణం..

పస్తులుంటున్న విద్యార్థులు

ప్రధానోపాధ్యాయుడు సిరాజుద్దీన్‌తో వాగ్వాదం చేస్తున్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు

వైసిపి చేతల ప్రభుత్వం : పెద్దారెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

వైసిపి ప్రభుత్వం మాటలు చెప్పేది కాదని, చెప్పింది చేసేదే వైసిపి ప్రభుత్వమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసిన ఘటన సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందుజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, హాజీవలి, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హింసలేని సమాజాన్ని నిర్మిద్దాం

మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువు - మహిళా పోరుయాత్రలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-ఉరవకొండ

దాడులు, హత్యలు, అత్యాచారాలు, హింసలేని సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందుకు నడవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పోరుయాత్ర గురువారం సాయంత్రం ఉరవకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడల్లా సమాజంపై దాడి జరుగుతూనే ఉందన్నారు. గుజరాత్ ఘటనను ఇప్పటికీ దేశం మరిచిపోలేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్‌లో జరిగిన మారణహోమం కూడా దేశచరిత్రలో ఓ మాయని మచ్చలా ఉండిపోతుందన్నారు. ముఖ్యంగా మహిళలపై హింసకు మద్యం, మత్తుపదార్థాలే కారణం అవుతున్నాయన్నారు. వాటిని నివారించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ పోరుయాత్రకు మహిళలు హాజరై జయప్రదం కోసం సహకరిస్తుండటం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఆగస్టు 8న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, రాజేశ్వరి, ప్రజానాట్య మండలి క్రిష్ణవేణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీనరసమ్మ, మంజుల, జ్యోతి, మరియమ్మ, కృపమ్మ, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, రాజశ్వరి, సిపిఎం జిల్లా కమిటీ నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సింహాద్రి నాయక్, విద్యార్థినులు పాల్గొన్నారు.

తాడిపత్రిలోమాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

తాడిపత్రిరూరల్ : దేశంలో రోజురోజుకూ మహిళలు, చిన్నారులపై దాడులు, హింస విపరీతంగా పెరిగిపోతున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళల పోరుయాత్ర గురువారం కడప జిల్లా నుంచి అనంతపురం జిల్లాలోకి ప్రవేశించింది. ఇందులో భాగంగా తాడిపత్రి రూరల్ పరిధిలోని పుట్లూరు రోడ్డు సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాలన్నారు. హింస లేని సమాజం కోసం చేయిచేయి కలుతుదామని పిలుపునిచ్చారు. మహిళల రక్షణే తమ లక్ష్యం అంటూ గద్దెనెక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం చట్టాలను చేయడం కాదు..వాటిని కఠినంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ రాష్ట్రంలోని మహిళలకు అండగా ఉంటారా.. లేదా.. అనేది స్పష్టం చేయాలన్నారు. టిడిపి తటస్థంగా ఉంటామనడం అంటే 'గోడమీద పిల్లి' లాంటి వేషాలేనని విమర్శించారు. ఇకపోతే ప్రశ్నించేందుకే వచ్చామని చెప్పుకుంటున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మణిపూర్ హత్యలు, అత్యాచారాలపై ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ, సిఐటియు నాయకులు జగన్మోహన్‌రెడ్డి, ఉమాగౌడ్, హనుమంతురెడ్డి, ఎస్ఎఫ్ఐ వరుణ్, కళాజాత బృందం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన

ఉరవకొండలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా కార్యదర్శి రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళల పోరుయాత్ర గురువారం మండల కేంద్రంలో సాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే హింస, అశ్లీలత, అసమానతలను ప్రేరేపించే చలనచిత్రాలు, టీవీ సీరియల్స్, ఇంటర్‌నెట్ కార్యక్రమాలను నిషేధించాన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు డాక్టర్ ప్రసూన, మునిజ, ఒడ్డుపల్లి నాగమ్మ, చిట్టెమ్మ, పోలమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : కేంద్రంలోని బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పోరుయాత్ర బస్సుజాత గురువారం రాత్రి గుంతకల్లుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సిఐటియూ కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రమాదేవి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, రాజశ్వరి, ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆహార భద్రతా మిషన్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

అనంతపురం ఎడిఎ ఎం.రవి

ప్రజాశక్తి-అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ ఎం.రవి

అనంతపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో జాతీయ ఆహారభద్రతా మిషన్ కింద చేపట్టిన చిరుధాన్యాల సాగును పెంచాలని ఎడిఎ రవి ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎడిఎ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా డెమోనిస్ట్రేషన్ గురించి వివరాలు, ఎలా చేయాలనే వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వెంకటేశ్వరప్రసాద్, శశికళ, సుచరిత శ్యాంసుందర్‌రెడ్డి, విజయకుమార్, సునీత, సాయిలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారులు మురళి, సుజిత, శైలజ, అలేఖ్య, పవన్, జ్ఞానజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ బాధితుడికి పింఛన్ అందజేత

పింఛన్ అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీ చంద్రబాబు నగర్‌కు చెందిన డయాలసిస్ బాధితుడికి గురువారం పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణ మాట్లాడుతూ బాబ్‌జాన్‌కు రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో తీవ్ర ఆరోగ్య ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే అనంత వెంకట్రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు డాక్టర్లు పరీక్షించి డయాలసిస్‌కు అర్హత సర్టిఫికెట్ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో మంజూరైన రూ.10వేల పింఛన్ సొమ్మును అందజేశారు. పింఛన్ అందించిన వారిలో సచివాలయ కార్యదర్శి నల్లపరెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని శనగలగూడూరు రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పిఎం కిసాన్ ఇకెవైసి, సిసిఆర్‌సి కార్డులు, ఫర్టిలైజర్ సేల్స్, కష్టం హైరింగ్ సెంటర్ (సిహెచ్‌సి) డేటా ఎంట్రీలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఈక్రాప్ బుకింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ చెంగల్‌రాయుడు, ఎఒ కాత్యాయని, విహెచ్ఎ రామలక్ష్మి పాల్గొన్నారు.

రికార్డులుపరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

నీటి సమస్య పరిష్కారం

పైప్‌లైన్ మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 15వ వార్డు శివరామిరెడ్డి కాలనీలో నీరు సరఫరా అయ్యే ట్యాంకుకు సంబంధించి ఐరన్ పైపులు వేసి నీటి సమస్యను పరిష్కరించారు. పైపులు దెబ్బతినడంతో స్థానికులు నీటి సమస్యతో ఇబ్బందులకు గురయ్యారు. దీంతో సమస్యను వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన సర్పంచి లలిత, కార్యదర్శి గౌస్ సాహెబ్‌తో చర్చించి కొత్తపైపులు వేయడంతోపాటు దగ్గరుండి విద్యుత్ సామగ్రిని ఏర్పాటు చేయించి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

భర్తకు భార్యను అప్పజెప్పిన పోలీసులు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలో అదృశ్యమైన మహిళను పోలీసులు గురువారం తన భర్త వద్దకు చేర్చారు. పట్టణంలోని చెంబులబావి విధికి చెందిన నాగార్జున భార్య భారతి 2022 మే 2న అదృశ్యమైంది. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి సెల్‌ఫోన్ నంబర్ ఆధారంగా నరసరావుపేటలో ఉన్నట్టు గుర్తించారు. వెంటనే సీఐ ప్రత్యేక బృందాన్ని నరసారావుపేటకు పంపి స్థానిక పోలీసుల సాయంతో భారతిని గుత్తికి తీసుకొచ్చారు. డిప్యూటీ తహశీల్దార్ లలిత సమక్షంలో భారతిని భర్త నాగార్జునకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ రంగయ్య, హెడ్‌కానిస్టేబుల్ హనుమంతు, మహిళా హోంగార్డు నిర్మల పాల్గొన్నారు.

మళ్లీ వైసిపిదే అధికారం

ప్రజాశక్తి-గుత్తి

2024లో కూడా వైసిపిని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని డోన్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలో గురువారం జరిగిన ఎన్నికల పరిశీలకుల సమావేశానికి కోనా మురళీధర్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో విజయం సాధించేందుకు పరిశీలకులు కృషి చేయాలని సజ్జల సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా జరిగేలా పరిశీలకులు తమ బాధ్యతలు వేగవంతం చేయాలని దిశా,నిర్దేశం చేశారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకురాలు కోనా శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొన్న డోన్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు తప్పనిసరిగా ఆంగ్లభాషపై పట్టు సాధించాలని శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ పర్వీన్ మేడం ఆధ్వర్యంలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆంగ్లభాషకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అలాంటి భాషపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలన్నారు. అనంతరం ఎస్ఎ రైటింగ్, చేతిరాత పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు భాగంగా పిల్లలు ఏర్పాటు చేసిన చార్టర్లు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ చంద్రమోహన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి మాధవీలత, ఇంగ్లీష్ విభాగం హెచ్‌ఒడి శశికళ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి

ఎఐఎల్‌యు సెమినార్ పోస్టర్ల ఆవిష్కరణ

అనంతపురం కలెక్టరేట్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఎఐఎల్‌యు) ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నగరంలోని విజయనగర లా కళాశాలలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.విశ్వనాథ్‌రెడ్డి, వెంకటరాముడు తెలిపారు. ఈ మేరకు నగరంలోని బార్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెమినార్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్పెసిఫిక్ రిలీఫ్ అండ్ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌పై సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌కు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్, మెంబర్ ఆఫ్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎ.రామిరెడ్డి, జనరల్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది పి.గురుప్రసాద్ హాజరవుతారని, కావున న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఉమాపతి, జైరామ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, సతీష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

అనంతపురం : అనంతపురం సమీపం లోని బ్రాహ్మణపల్లి దగ్గర ఉన్న ఎన్‌సిపి క్యాంపులో అనంతపురం అగ్నిమాపక అసిస్టెంట్ ఆఫీసర్ కేపీ లింగమయ్య ఆధ్వర్యంలో గురువారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

In the court of the prl.Junior Civil Judge, Ananthapuramu
O.S.No:292/2019

Between:
M.Nagarjuna Reddy ...plaintiff
And
N.Thamma Reddy ...Defendant
Notice to Defendant.
To,
N.Thamma Reddy S/o Verana Reddy, R/at Chitranayakana Halli (Village & Post) Challakere Taluk, Chitradurga Dist, Karnataka State.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 28-08-2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఆలూరు రాఘవేంద్ర,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440181500

In the court of the IInd Addl. Junior Civil Judge, Ananthapuramu
O.S.No:1000/2021

Between:
G.Indira ...plaintiff
And
G.Brahananda Reddy and others ...Defendants
Notice to Defendant No:5 & 6
D5: G.Raviteja S/o G.Dayananda Reddy Working as C.E.Public Health and Municipal Enginering Section, Rajamandry.
D6: G.Ramakanth Reddy S/o G. Dayananda Reddy R/at D.No:1-303, Kasturi Bai Street, Indira Gandhi Circle, Kadiri Town, Sri Sathya Sai Dist.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 11-08-2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
భాస్కర రవి ప్రసాద్,
అడ్వకేట్, అనంతపురం సెల్:9849663288

In the court of the Senior Civil Judge, Gooty
I.A.No:269/2022 in I.A.No:170/2020 in O.S.No:Nil/2014

Between:
Andhra Pragathi Grameena Bank, Tadipatri Rep by its Branch Manager
...Petitionr/Petitionr/plaintiff
And
Juturu Jakkaraiah died by his L.rs,
D.Jakkaraiah and others
...Respondents/Respondents/Defendants
Notice to Respondent No:6
R6: S.Ravi S/o J.Jakkaraiah H/o Rabi Kamma O/o Sub-Engineering Building IB Sub Division, HLC, Nadalapadu Tadipatri Town, Ananthapur Dist.
పై నెంబరు పిటీషన్‌లో 6వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 09-08-2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ,
అడ్వకేట్, గుత్తి సెల్:9885896307

ప్రజా సంక్షేమమే పరమావధి : విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ప్రజల సంక్షేమమే పరమావధిగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' ద్వారా రాయదుర్గం నియోజకవర్గంలో 84,873 ఇళ్లను సర్వే చేసి 20,680 మందికి ధ్రువీకర ణ పత్రాలు అందించామన్నారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని, అర్హులై ఉండి అందకపోతే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. జగన్ పారదర్శకంగా అమలుచేస్తున్న పథకాలను చూసి జీర్ణించుకోలేని టిడిపి నాయ కులు ఇష్టానుసారం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గల్లంతవ్వడం ఖాయమని, డిపాజిట్లు కూడా దక్కవన్నారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర రైతు విభా గం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మున్సిపల్ వార్డు సభ్యులు గోవిందు, పెద్ద వన్నూరప్ప, సంజీవ, గోవిందరాజులు, పార్టీ నాయకులు కాంతారెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వైద్యాధికారిణి తెహరున్నీసా హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కెజిబివిలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఆడపిల్లల అభివృద్ధికి తోడ్పాటును అందిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని కుటుంబాలు పుట్టబోయేది ఆడా..మగా అని తెలుసుకుని గర్భస్రావానికి సిద్ధపడుతున్నారన్నారు. దీన్ని అరికట్టాలనే 1994లో గర్భస్థ నివారణ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. కావున లింగనిర్ధాణ పరీక్షలు నేరమన్నారు. అలాగే యువతీ, యువకులకు పెళ్లీడు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్, హెల్త్ సూపర్‌వైజర్లు బి.ఈశ్వరమ్మ, పిహెచ్ఎం చెన్నమ్మ, రమీజా, సచివాలయ ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, ప్రధానోపాధ్యాయురాలు నాగవేణి, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థినులు

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని చెన్నంపల్లి గ్రామ పరిధిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవతో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ పరిధిలో చెన్నంపల్లి, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, వెంకటాపురం గ్రామాలకు సంబంధించిన 1,350 వ్యవసాయ, 2,150 గృహ విద్యుత్ సర్వీసులు ఉన్నాయన్నారు. ఈ పరిధిలో వ్యవసాయానికి సంబంధించి లోవోల్టేజ్ ఉండటంతో సమస్యను ఎమ్మెల్యే పద్మావతితోపాటు తన దృష్టికికి తీసుకురావడంతో నూతన సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. దాదాపు రూ.2.30 కోట్లతో సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారి ఎస్ఇఎం సురేంద్ర, ఇఇజెవి రమేష్, డిఇఇకె రఘు, వైసిపి మండల సీనియర్ నాయకులు, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఆలూరు రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాధా మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు గువ్వల వెంకటరెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ విజయ్‌భాస్కర్, మండల విద్యుత్ శాఖ ఎఇ ప్రతాప్, వైసిపి నాయకులు రామకృష్ణారెడ్డి, బైపిరెడ్డి, మానేరు కొండమ్మ, ఎస్సీ సెల్ కాటమయ్య, గంగరాజు, చికెన్ నారాయణస్వామి, కన్‌స్ట్రక్షన్ విభాగం కె.మోహనమ్మ, కె.శ్రీకాంత్‌రెడ్డి, పి.నజురుద్దీన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి

ఎస్సీల భూ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుత్తి

ఎస్సీల భూ సమస్యలు పరిష్కరించాలని ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పట్టణంలోని దివ్యాంగుల సంఘం కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా చేపట్టనున్న ధర్నాకు మాదిగలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కాశీం, లాలెప్ప, వెంకటేష్, శివరాం, శంకర్ పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఆర్‌బికెలో ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఎడిఎ లక్ష్మానాయక్

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ప్రతి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఎడిఎ లక్ష్మానాయక్ ఆదేశించారు. స్థానిక ఎడిఎ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతు భరోసా కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ పిఎం కిసాన్, ఈ కేవైసీ, ఎన్‌పిసి ఇన్ యాక్టివ్‌లో ఉన్న రైతులను బ్యాంకులకు పంపించి వంద శాతం ఎన్‌పిసి, పిఎం కిసాన్, ఈకేవైసీ పెండింగ్‌ను శుక్రవారం సాయంత్రం 5 గంట ల లోపు పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ విత్తనాలు, ఎరువులకు సంబంధించిన డబ్బులను ఏపీ సీడ్స్, మార్క్ ఫెడ్ ఖాతాలో జమ చేయాలన్నారు. ఖరీఫ్-2023కు సంబంధించి ఈ పంట నమోదును పకడ్బందీగా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎఒ మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ లక్ష్మానాయక్

స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్‌గా రామాంజనేయులు

బుక్కరాయసముద్రం : స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్‌గా తలారి రామాంజనేయులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎంపిడిఒ విజయభాస్కర్‌తో నియామక పత్రాలు అందుకున్న తర్వాత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్‌గా పని చేయడంతో ప్రస్తుతం తిరిగి కో ఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిపారు. సిఎం జగన్ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపిడిఒ నుంచి నియామక పత్రం అందుకుంటున్న రామాంజనేయులు

7న రౌండ్‌టేబుల్ సమావేశం

ఉరవకొండ : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ఈనెల 7న సిపిఐ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

సచివాలయాల తనిఖీ

ఉరవకొండ : పట్టణంలోని 2, 4వ సచివాలయాలతోపాటు మండల పరిధిలోని షేక్షానుపల్లి, లత్తవరం సచివాలయాలను ఎంపిడిఒ వరలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

గార్లదిన్నె : మండల పరిధిలోని పెనకచెర్ల, కొత్తపల్లి గ్రామాల్లో రైతు ఉప్పర వెంకటేష్‌కు చెందిన గడ్డివామికి గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. వెంటనే స్థానికులు ఫైర్ ఇంజన్ ఫోన్ చేయగా వచ్చి ఆర్పేలోపు వామి పూర్తిగా కాలిబూడిదైనట్లు బాధిత రైతు వాపోయాడు. దీంతో రూ.1,70,000 నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

మంటలను ఆర్పుతున్న ఫైర్ ఇంజిన్ సిబ్బంది

ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

బెతస్త పాఠశాలను సీజ్ చేయాలి
విద్యార్థి సంఘాల ఆందోళన

ఉరవకొండ : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఉన్న బెతస్త ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సీజ్ చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బెతెస్త పాఠశాల యాజమాన్యం ఫీజుల కోసం దళిత విద్యార్థిని ఇబ్బందులు పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం ఉరవకొండలోని ఎంఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాకెట్ల గ్రామానికి చెందిన ఓ విద్యార్థినికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ కోటా కింద 1వ తరగతిలో బెతెస్త పాఠశాలలో సీటు లభించిందన్నారు. అయితే ఫీజు కట్టలేదని విద్యార్థినిపై అనుచితంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. వెటనే విద్యార్థిని పట్ల దురుసుగా ప్రవర్తించిన కరస్పాండెంట్‌తో హెడ్మాస్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శులు సింహాద్రి, ధనుంజయ, బాలకృష్ణ, జివిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే పురుషోత్తం, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి మధుప్రసాద్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చిరంజీవి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, ఎంఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమించి ప్లాట్లు వేయడం తగదు

పెనుకొండ : నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురంలో సర్వే నంబర్-180లో షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో ప్రభుత్వ అధికారిక లేఅవుట్‌లో రోడ్లను ఆక్రమించి ప్లాట్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కమిషనర్ వంశీకృష్ణభార్గవకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆ కాలనీలో 200 కుటుంబాలు నివసిస్తున్నాయని, ప్రభుత్వ లేఅవుట్ మేరకు రోడ్లు వున్నాయని తెలిపారు. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రోడ్ల ఆక్రమణలను ఆపాలని కోరారు. తాము నగర పంచాయతీ ఆదాయానికి వ్యతిరేకం కాదని, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ నిబంధనలు పాటించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

నవోదయలో రీజినల్ టేబుల్ టెన్నిస్ పోటీలు

లేపాక్షి: స్థానిక నవోదయ పాఠశాలలో నిర్వహించిన రీజినల్ టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం తహశీల్దార్ కాటంబాబు, ప్రిన్సిపల్ నాగరాజు ప్రారంభించారు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకూ జరిగే ఈ పోటీల్లో తిరువనంతపురం, వయనాడు, చిత్రదుర్గ, తుంకూరు, గుల్బర్గా, మహబూబ్‌నగర్, కృష్ణా, కర్నూలు నవోదయ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కో నవోదయ నుంచి ఆరుగురు బాలికలు, ఆరుగురు బాలురు హాజరయ్యారు. అండర్-14, 17, 19స్థాయిలో మూడు రోజుల పాటు పోటీలు జరుగుతున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగరాజన్, కోఆర్డినేటర్ షేక్ అస్తఫ్ అలీ, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే 'సంపూర్ణ పోషణ'

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లులో పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, తదితరులు

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ సంపూర్ణ సరుకులను అంగన్‌వాడీలు ఇళ్ల వద్దకే వెళ్లి అందించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు గత ప్రభుత్వాల హయాంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించేవారన్నారు. అయితే వారి ఇబ్బందులు గుర్తించిన సిఎం జగన్ ఈనెల నుంచి అంగన్‌వాడీలు బాధితుల ఇళ్ల వద్దకే వెళ్ల సరుకులు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ మైమున్నీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, పుష్పావతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీలంక కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ సుజాత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా టిహెచ్ఆర్ (వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకులు) పంపిణీ చేశారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎఎన్ఎం కృష్ణకుమారి, అంగన్‌వాడీ రేష్మాఖాన్, హెల్పర్ ధనలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని బిసి కాలనీలో 1, 2వ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భవతులకు గురువారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద ఇళ్లకు వెళ్లి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు నాగమ్మ, జ్యోతి, మహిళా పోలీస్ అనురాధ, ఆయాలు వరాలమ్మ, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, వైస్ ఎంపిపి రాకెట్ల పుష్పావతి భీమ్‌రావు అన్నారు. గురువారం విడపనకల్ మండల పరిధిలోని గడేకల్, డోనేకల్, పాల్తూరు, మాలాపురం, హావలిగ, పెంచలపాడు, విడపనకల్, ఎన్.తిమ్మాపురం తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంతోపాటు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే చిన్నారులకు ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాలు తాపించడం వల్ల శిశువు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు బలంగా ఉంటారన్నారు. తల్లిపాలను మించిన పౌష్టికాహారం లేదన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహాలర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, ఎఎన్ఎంలు సుగుణ, లీలావతి, మహిళా సంరక్షణ కార్యదర్శులు అరుణ, మహేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, నిర్మల, రాజమ్మ, వనిత, భారతి, లక్ష్మి, హేమలత, ఎన్.తిమ్మాపురం గాయాత్రిదేవి, డోనేకల్ అంగన్‌వాడీ సిబ్బంది మల్లీశ్వరి, సునీత, వరలక్ష్మి, పాల్తూరు సర్పంచి బ్యులారాణి రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఎఎన్ఎంలు శ్రావణి, కళావతి, అనిత, మహిళా సంరక్షణ కార్యదర్శులు నాగమణి, అలివేలమ్మ, అంగన్‌వాడీలు నాగవేణి, లక్ష్మీదేవి, దుర్గాదేవి, రాధమ్మ, ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, ఈరమ్మ, మాలాపురం సర్పంచి ఆశాలత, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీరేఖ, అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి, హెల్పర్ పుష్పావతి, హావలిగ సర్పంచి గీతమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది అంబికా, నాగవేణి, రుద్రమని, శశికళ, రమాదేవి, ఎం.నాగవేణి, సమీత, అంజలీదేవి, శాంతి, విడపనకల్ సర్పంచి చంద్రశేఖర్, వార్డు మెంబర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ సిబ్బంది వనజాక్షి, ప్రేమలత, అనంతలక్ష్మి, పెంచలపాడు సర్పంచి పార్వతి కేశన్న, అలివేళమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని రేకులకుంట, దండువారిపల్లి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య పోషణ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ ఆరోగ్య పోషణ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నరసమ్మ, ఎంపిటిసి విజయలక్ష్మి, మహిళా పోలీసు ఉమ, అంగన్‌వాడీ విమలా సుజాత, వాలంటీర్లు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని నేతాజీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ పరిధిలోని బాలింతలు, గర్భిణులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ హరిత మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి బి.మానస, అంగన్‌వాడీ కార్యకర్త జి.నిర్మల, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

అలాగే నగరంలోని 36వ డివిజన్‌లోని గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ పోషకాహార కిట్లను కార్పొరేటర్ అనూరాధ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణుల్లో రక్తహీనత ఏర్పడి ప్రసవ సమయంలో ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం తీసుకొచ్చిందన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ సెంటర్‌లకు వచ్చి పోషకాహారం తీసుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారి ఇంట వద్ధకే వెళ్లి పోషకాహార కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కే లు చంద్రలేఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు జమున, సింధు, రుక్మిణి, సౌజన్య, సంధ్య, హెల్పర్‌లు శ్యామల, సుకన్య, రమణమ్మ, 35వ డివిజన్ కార్పొరేటర్ సుమ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సిటీ : గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని మరింత పౌష్టికారం అందించాలనే సిఎం జగన్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని తీసుకొచ్చారని రుద్రంపూట సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. గురువారం రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబునగర్‌లో ఉన్న ఐదు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు డేరాజ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురంలో పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న 42వ డివిజన్ కార్పొరేటర్ హరిత

జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటుపై శిక్షణ

రాయదుర్గం : మున్సిపాలీటీ పరిధిలో 'జగనన్న మహిళా మార్ట్' ఏర్పాటు విషయమై గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్‌పర్సన్ పి.శిల్ప ఆధ్వర్యంలో 'జగనన్న మహిళా మార్ట్' కార్యనిర్వాహక సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మార్ట్ ఏర్పాటు, మార్గదర్శకాలు, కార్యాచరణ, తదితర విషయాలను వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, వలిబాషా, వార్డు సభ్యులు గోవిందరాజులు, మెప్మా టిఎంసి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి